కేటీఆర్‌ను కలిసిన జిల్లా నేతలు

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయ కార్యదర్శి మాదాడి రమేశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సాన్వి డిఫెన్స్ అకాడమీలో న్యూఇయర్ వేడుకల్లో నిర్వాహకులు, విద్యార్థులు

అట్టహాసంగా ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం

కమాన్‌చౌరస్తా, జనవరి 1: ఆంగ్ల సంవత్సరం 2025ను స్వాగతిస్తూ జిల్లా వ్యాప్తంగా సంబురాలు అంబరాన్నంటాయి. విద్యాసంస్థల్లో విద్యార్థులు ఆడిపాడి సందడి చేశారు. సాన్వి డిఫెన్స్ అకాడమీ, పారమిత విద్యాసంస్థల్లో న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా సాగాయి. బుధవారం సాయంత్రం సమయంలో డీర్ పార్క్, ఉజ్వల పార్క్, మానేరు డ్యాం, తీగల వంతెన వద్ద జన సందడి కనిపించింది.

ప్రముఖులకు శుభాకాంక్షల వెల్లువ..

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా, మేయర్ సునీల్ రావుకు ఆయన క్యాంపు కార్యాలయంలో

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

పలువురు ప్రత్యేక క్యాలెండర్ అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337305

CHANGE OF NAME

★Mule VijayaLaxmi, W/o Mule Muninder H.No. 4-131/1, V/o Satrajupalle, Vemulawada mandal, Rajanna Sircilla Dist., have changed my Name as "Mule Laxminarsamma"
NTK-0000

CHANGE OF NAME

I, 23102820X, SEP RANGU PRASHANTH, H.No. 2-40, V/o. Laxmipur, Thangallapalli mandal, Rajanna Sircilla Dist, Telangana, Pin. 505301, have changed my wife's Name RANGU MOUNIKA to NALLAGONDA MOUNIKA For Records and Documents and for all purposes vide an affidavit sworn before Notary, Rajanna Sircilla, Telangana. SL.No. 4052/45 Dated. 28/12/24 For Public.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

కాకతీయ కాలువ నీళ్లు సరిపోయేనా..!

- జోరందుకున్న యాసంగి నాట్లు
- 7లక్షల ఎకరాలకు అందించేందుకు అధికారుల ప్రణాళికలు
- అందుబాటులో ఉన్నవి మాత్రం 29 టీఎంసీలే!

యాసంగి నాట్లు జోరందుకున్నాయి. కాకతీయ కాలువ ద్వారా మొత్తం 7లక్షల ఎకరాలకు నీళ్లందించేందుకు ఇరిగేషన్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయగా, మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి నీటి విడుదలను ప్రారంభించారు. అయితే ఎల్ఎండీ, ఎస్సారార్ జలాశయాల్లో 24 టీఎంసీలే అందుబాటులో ఉండడం, పైనుంచి వచ్చే అవకాశం తక్కువగా ఉన్న నేపథ్యంలో పంటల సాగుకు సరిపడా నీళ్లు వస్తాయో.. రావోనని కాకతీయ కాలువ పరీవాహక ప్రాంతాల రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



కాకతీయ కాలువ నుంచి నీళ్లు విడుదలను ప్రారంభిస్తున్న కలెక్టర్ (ఫైల్)

తిమ్మాపూర్, జనవరి 1: లోయర్ మానేరు జలాశయం(ఎల్ఎండీ) నుంచి కాకతీయ కాలువ ద్వారా సూర్యాపేట జిల్లా వరకు రైతులకు 7లక్షల ఎకరాలను పారించేలా నీటిని అందించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎల్ఎండీ హెడ్ రెగ్యులేటర్ నుంచి సూర్యాపేట వరకు రెండు జోన్‌లుగా విభజించి నీటిని విడుదల చేశారు. ప్రధాన కాలువ ప్రారంభం నుంచి 284కిలోమీటర్ వరకు మహబూబాద్ దాక జోన్-1కు 8రోజులు, అక్కడి నుంచి సూర్యాపేట వరకు జోన్-2కు 394కిలోమీటర్ల వరకు 7రోజుల పాటు నీటిని విడుదల చేయనున్నారు. ప్రధాన కాలువకు మూడు నెలల పాటు నిరంతరంగా నీటి విడుదల కొనసాగనుండగా.. విడుతల వారీగా వదలనున్నారు.

29టీఎంసీలతోనే సరి..

ఎల్ఎండీ నుంచి కాకతీయ కాలువ ద్వారా దాదాపు 9లక్షల ఎకరాలు పారాల్సి ఉండగా.. ప్రస్తుతం 7లక్షల ఎకరాలకు నీటి విడుదలకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అధికారులు చెబుతున్న ప్రకారం నీటిని మార్చి31వరకు విడుదల చేస్తారు. ఈ మూడు నెలలకు 7లక్షల ఎకరాల పారకానికి 29 టీఎంసీలు సరిపోతాయా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. అసలే యాసంగి.. యాసంగికి పొలాలకు నీళ్లు ఎక్కువగా అవసరం పడుతాయి. ఈ క్రమంలో చివరి వరకు వెళ్తాయా.? వెళ్లినా పంట పూర్తయ్యే దాక ఇచ్చే అవకాశం ఉంటుందా అన్నది స్పష్టంగా తెలియరావడం లేదు.

10వేల ఎకరాలకు ఒక టీఎంసీ..

ఒక టీఎంసీ నీళ్లు పది వేల ఎకరాలకు పంట పూర్తయ్యేవరకు సరిపోతాయి. ఈ లెక్కన 7లక్షల ఎకరాలకు 70టీఎంసీల నీళ్లు అవసరం పడుతాయి. అయినప్పటికీ వారబంధీ పద్ధతిన విడుదల చేసినా పంటలు ఎండిపోకుండా ఉంటాయా అన్నది సందేహమే..! ప్రస్తుతం అధికారుల లెక్క ప్రకారం ఎల్ఎండీ, మిడ్ మానేర్ నుంచి 24టీఎంసీలు మాత్రమే సాగునీటి అవసరాలకు వినియోగించనున్నారు. అలాగే ఎస్సారెస్పీ నుంచి మరో 5టీఎంసీలు వినియోగించనున్నారు. ఈ నీళ్లను 7లక్షల ఎకరాలకు ఎలా సర్దుబాటు చేస్తారో నని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ప్రస్తుతానికి 24టీఎంసీలే..

అధికారులు 29టీఎంసీలతో సరిపెడుతాం అని చెప్తున్నా.. ప్రస్తుతం ఎల్ఎండీ, మిడ్ మానేరు జలాశయాల నుంచి సాగునీటికి కోసం అందుబాటులో ఉన్నది కేవలం 24టీఎంసీలు మాత్రమే. మరో 5టీఎంసీలు ఎస్సారెస్పీ నుంచి తీసుకోవాల్సి ఉంటుంది. చివరి వరకు ఎద్దడి కాలంలో 5టీఎంసీలు వస్తేనే ఎంతో కొంత వరి పంట పొట్ట దశలో మేనేజ్ చేసే అవకాశం ఉంటుంది. లేకపోతే రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

ముదురుతున్న నార్లు..

కాకతీయ కాలువ పరీవాహక ప్రాంత రైతులు నీటి విడుదల కోసం ఎదురు చూస్తున్నారు. మూడు నెలలే విడుదల చేస్తామని చెప్పడంతో ముందస్తుగా నార్లు పోసుకున్న రైతులు దుక్కులు దున్నేందుకు నీళ్లు లేకపోవడంతో ఎప్పుడెప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారు. చాలా మంది రైతులు సొంతంగా బావులు, బోర్లు ఉండగా.. కొంత మంది మాత్రం కేవలం కాలువలపైనే ఆధారపడుతున్నారు. అలాంటి రైతుల నార్లు ముదిరిపోతున్నాయి.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి. ఒక డిస్ట్రిబ్యూటరీకి చెందిన రైతులు ఒకే రకమైన పంటను వేసుకోవాలి. రైతులు ఇష్టం వచ్చిన పంట సాగు చేస్తే నీటిని విడుదల చేయడానికి ఇబ్బందులు ఎదురవుతాయి. అలాగే చివరి రైతు వరకు నీళ్లు వెళ్లేందుకు అందరూ సహకరించాలి. ఎక్కడైనా ఇబ్బందులుంటే నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం అందించాలి. మూడు నెలల పాటూ ఎల్ఎండీ నుంచి నిరంతరంగా నీటి విడుదల కొనసాగుతుంది.

-శంకర్, ఈఎన్సీ, కరీంనగర్

ఇద్దరు కానిస్టేబుళ్లకు సేవా పతకాలు

కాసుల శ్రీనివాస్

మాదాసు రవి

రాంనగర్, జనవరి 1: రాష్ట్ర ప్రభుత్వం ఏటా ప్రకటించే సేవా పతకాలకు జిల్లాకు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు ఎంపికయ్యారు. వీణవంక మండలం కిష్టంపేటకు చెందిన మాదాసు రవి స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగంలో రాష్ట్ర సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన పతకాల్లో మాదాసు రవి సేవా పతకానికి ఎంపికయ్యారు. కరీంనగర్ సీఐడీ విభాగంలో పనిచేస్తున్న కాసుల శ్రీనివాస్ కూడా సేవా పతకానికి ఎంపికయ్యారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

మానకొండూర్ రూరల్, జనవరి 1: జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన మొగిలి పాక తిరుపతి గౌడ్ బుధవారం ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో అదుపు తప్పి పడడంతో కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అక్కడ ఉన్న తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులు, బంధువులకు సమాచారం అందించడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చేర్పించి, చికిత్స అందిస్తున్నారు. తీవ్ర గాయాలైన గీత కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, గౌడ్ సంక్షేమ సంఘం మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్ గౌడ్ కోరారు.



కలెక్టర్ పమేలా సత్పతికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు



చిగురుమామిడి: సతీశ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ మండల నాయకులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

బీఆర్ఎస్ నగర కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న అధ్యక్షుడు చల్లా హరిశంకర్, నాయకులు

కొత్తపల్లి/చిగురుమామిడి/కార్పొరేషన్, జనవరి 1: జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పలుచోట్ల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేకులు కోసి సంబురాలు నిర్వహించారు. టీఎన్జీవోల సంఘం జిల్లాశాఖ ఆధ్వర్యంలో పలువురు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. అంతకుముందు మాజీ ప్రధాని దివంగత మన్మోహన్‌సింగ్ సంతాప దినాలను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. నూతన సంవత్సర వేడుకల సంబురాల్లో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, టీజీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్‌గౌడ్, కార్యదర్శి అరవిందరెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోటరామస్వామి, శంకర్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెండ్యాల కేశవరెడ్డి, ఎలదాసరి లింగయ్య, టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు ముప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాగుల నర్సింహస్వామి, ఒంటెల రవీందర్‌రెడ్డి, రాజేశ్‌భరద్వాజ్, సుమంత్‌రావు, గంగారపు రమేశ్, ప్రసాద్‌రెడ్డి, వాస్తవిక్, శ్రీమాన్‌రెడ్డి, పోలుకిషన్, కామ సతీశ్, కరుణాకర్, జలాలుద్దిన్, మన్మీత్‌సింగ్, బాస పవన్‌కుమార్, రాజేశ్వర్‌రావు, రామ్మోహన్, మహేందర్‌రెడ్డి, రాజు నాయక్, అభినయరెడ్డి, విజయ్, అస్గర్, కమలాకర్, లవకుమార్, సబిత, సునీత, శైలజ, విజయలక్ష్మి, శారద, హరిప్రియ పాల్గొన్నారు.

- నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్, చిగురుమామిడి, సైదాపూర్, కోహెడ, అక్కన్నపేట్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌ను ఆయన నివాసానికి వెళ్లి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మండల నాయకులు ఆకవరం శివప్రసాద్, బెజ్జంకి రాంబాబు, మాజీ సర్పంచులు జక్కుల రవి, బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్, ముప్పిడి వెంకట నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు. కాగా, కొండాపూర్‌లో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు పెద్దపెల్లి భవాని, అరుణ్ కుమార్, గునుకుల పల్లెలో మాజీ సర్పంచ్ గునుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో కేక్ కట్ చేసి, గ్రామస్తులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
- నగరంలోని బీఆర్ఎస్ నగర కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షుడు షాకాత్, బీఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోన కుర్తి సాయికృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్, పార్టీ టౌన్ కమిటీ, డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులకు పతకాలు

కొత్తపల్లి, జనవరి 1 : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి సీఎం కప్ యోగా పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించారు. 10 నుంచి 14 సంవత్సరాల్లోపు ట్రెడిషనల్ యోగాసన పోటీల్లో మానకొండూర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న పురాణం దీపక్ స్వర్ణ పతకం, ఆర్టిస్ట్ యోగాలో జే అశ్విత్ రజత పతకం, రిథమిక్ యోగాలో హర్షిత్ బాలాజీ రజత పతకం సాధించారు. అలాగే 14 నుంచి 16 సంవత్సరాల్లోపు బాలుర ట్రెడిషనల్ యోగాలో కే రంజిత్ కుమార్ కాంస్య పతకం సాధించాడు. వీరికి జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వీ శ్రీనివాస్, జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

పాలం వద్ద గుండెపోటుతో రైతు హఠాన్మరణం

శంకరపట్నం, జనవరి 1: కరీంపేట్ గ్రామంలో చింతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అనే రైతు పొలం వద్ద గుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో నూతన సంవత్సర వేడుకల వేళ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి (54) బుధవారం పొలం వద్ద ఒక్కసారిగా గుండెలో నొప్పి అంటూ కుప్ప కూలాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న అతడి కొడుకు కృష్ణసాయిరెడ్డి అరుపులతో సమీపంలో ఉన్న రైతులు వెంటనే వచ్చి సీపీఆర్ చేశారు. అయినా ఫలితం కనిపించలేదు. శ్రీనివాస్‌రెడ్డికి భార్య స్వర్ణలత, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

రాంనగర్‌లో సీసీ కెమెరాలు ప్రారంభం

విద్యానగర్, జనవరి 1 : నగరంలోని 16వ డివిజన్‌లో గల రాంనగర్ రోడ్ నంబర్ 8ఏ లో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డివిజన్ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో ప్రతి గల్లీలో సీసీ కెమెరాలు ఉన్నాయని, ఇప్పటికే డివిజన్‌లో పూర్తి స్థాయిలో రోడ్లు, డ్రైనేజీలు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీటితో పాటు ప్రతి గల్లీకి సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఫ్లెక్సీల చించివేతపై పోలీసులకు ఫిర్యాదు



రామడుగు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామడుగు, జనవరి 1: నూతన సంవత్సరం పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో డిసెంబర్ 31న ఫ్లెక్సీలను ఏర్పాటు చేయగా, గుండి, కొరటపల్లి, కొక్కెరకుంట, వన్నారం గ్రామాల్లో వాటిని గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. దీనిపై బుధవారం బీఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించివేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. కాగా, బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదుపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లంక మల్లేశం, బత్తిని తిరుపతి గౌడ్, జాడి రాజు, పొన్నం శ్రీనివాస్‌గౌడ్, బండారి భరత్, జాడి లక్ష్మణ్, గంగి సుమంత్, కొత్తూరి సుమంత్ తదితరులు ఉన్నారు.

అయ్యప్ప ఆలయ చైర్మన్‌గా అనిల్‌కుమార్

అనిల్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

కమాన్‌చౌరస్తా, జనవరి 1: జిల్లా కేంద్రంలోని భగత్‌నగర్ హరిహరక్షేత్రం అయ్యప్ప ఆలయ చైర్మన్‌గా యాంగర్ల అనిల్‌కుమార్‌ను నియమిస్తూ దేవాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు విడుదల చేసినట్లు ఆలయ ఈవో కే కాంతారెడ్డి పేర్కొన్నారు. చైర్మన్‌గా అనిల్ కుమార్‌తో పాటు డైరెక్టర్లుగా కవిత, గంగం సత్యనారాయణ, గూడల కృష్ణ, కోమటిరెడ్డి అనంత రెడ్డి, కబీర శ్రీనివాస్ నియామకంకాగా, ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఆలయ ప్రధాన అర్చకుడు మంగళంపల్లి రాజేశ్వర శర్మ ఉంటారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకారం గురువారం ఉదయం ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఈవో కే కాంతారెడ్డి తెలిపారు.

బీమా కోరేగావ్ అమరులకు నివాళి

హుజూరాబాద్ టౌన్, జనవరి 1: భీమా కోరేగావ్ శౌర్య దివస్ సందర్భంగా మహార్ అమరులకు బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు నాయకులు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సొల్లు బాబు, పాక సతీశ్, పసుల స్వామి, సందేల వెంకన్న, నరేశ్, కోడం నరసింగం, ఆకునూరి అచ్యుత్, సాగర్, కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పీపీవీ జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్

కలెక్టరేట్, జనవరి 1: ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడిగా ఎ.శ్రీనివాస్ ఎన్నికయ్యారు. బుధవారం నగరంలోని కమాన్ సమీపంలో గల ఓ ప్రైవేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆసంఘం జిల్లా సర్వసభ్య సమావేశం అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా వి.భాస్కర్, ప్రధానకార్యదర్శిగా బి.రాజమల్లు, సహాయకార్యదర్శిగా వెగ్గలం మహేందర్, కోశాధికారిగా పోలాడి వెంకటేశ్వర రావు, ప్రచారకార్యదర్శిగా కరంటోతు జుమ్మేలాల్, కార్యవర్గ సభ్యులుగా శ్రీధర్, మనోజ్‌కుమార్, రాజ్‌మహ్మద్, గజేందర్ సింగ్, మదన్‌మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి శ్రీరామోజు వెంకటాచారి తెలిపారు.

బీసీ మహాసభకు తరలిరావాలి

కమాన్‌చౌరస్తా, జనవరి 1: ఈ నెల 3న ఇందిరా పార్క్ వద్ద సావిత్రీ ఫూలే జయంతి సందర్భంగా జరుగనున్న బీసీ మహాసభ పోస్టర్‌ను శాతవాహన యూనివర్సిటీ ఎదుట ఆవిష్కరించారు. బీసీల్లోని అన్ని కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని ఎస్‌యూ నాయకుడు నైతం మహేశ్ కోరారు. కార్యక్రమంలో రమేశ్, గోపతి అన్వేష్, మనోహర్, శివ పవన్, అఖిల్, ప్రేమ్ పాల్గొన్నారు.

నాణ్యమైన ఎరువులతో అధిక దిగుబడి

రేకొండలో విత్తనాలు, ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే చాడ, జిల్లా అధికారి

చిగురుమామిడి, జనవరి 1: రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వాడి అధిక దిగుబడి పొందాలని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి రామానుజాచార్యులు సూచించారు. మండలంలోని రేకొండ గ్రామంలో రేకొండ హాలిక్ శ్రమజీవి కోఆపరేటివ్ సొసైటీలో విత్తనాలు, ఎరువుల విక్రయ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సహకార సంఘాలు, సొసైటీలు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నాయని పేర్కొన్నారు. లాభార్జన లేకుండా సేవలందిస్తున్నాయని గుర్తు చేశారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మండల కొమురయ్య, ఇఫ్కో జిల్లా మేనేజర్ బాలాజీ, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, సొసైటీ కార్యవర్గ సభ్యులు అరిగెల రాజయ్య, కానవేని మచ్చయ్య, చాడ నారాయణరెడ్డి, గంద్రతి నారాయణ, బండారు కొమురయ్య, వివిధ పార్టీల నాయకులు పరకాల కొండయ్య, తమ్మిశెట్టి రవీందర్, సూరం ఐలయ్య, తెరాల సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

వెలమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కేడీసీసీబీ చైర్మన్ కొండూరు, మేయర్ సునీల్‌రావు

విద్యానగర్, జనవరి 1 : పద్మనాయక వెలమ సంఘం, కరీంనగర్ నూతన క్యాలెండర్‌ను బుధవారం కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, సంఘం న్యాయ సలహాదారు మధుసూదన్‌రావు పద్మనాయక కల్యాణ మండపంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయాలి

గన్నేరువరం, జనవరి 1: మండలంలోని హన్మాజీపల్లిలో ఇండ్ల స్థలాలకు పట్టాలు పంపిణీ చేసిన తర్వాతనే ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పట్టాలు ఉంటేనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో నిరుపేదలు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కనకయ్య, మల్లయ్య, ఆంజనేయులు, రాజమల్లు, రవి, మల్లయ్య, రవి, సంపత్ పాల్గొన్నారు.

వాలీబాల్, షటిల్ కోర్టు ప్రారంభం

వీణవంక, జనవరి 1: నర్సింగాపూర్ శ్రీ హరిహర క్షేత్ర పోషకసమితి ఆధ్వర్యంలో నూతన వాలీబాల్, షటిల్ కోర్టులను హరిహర ట్రస్ట్ నిర్వాహకులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత వ్యవసనాలకు లోనుకాకుండా క్రీడలపై, చదువుపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో హరిహర ట్రస్ట్ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెరవే 'సాహితీ సమాలోచన'

కమాన్‌చౌరస్తా, జనవరి 1: జిల్లా కేంద్రంలోని ఫిలింభవన్‌లో సాహితీ సోపతి, తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల అనంతరం స